విద్యా - ఉద్యోగ సమాచారం

5.07 లక్షల మంది.. 2,700 పరీక్ష కేంద్రాలు

- 50 అదనపు సెంటర్లు.. 15 వేల మంది అదనం
- పదో తరగతి వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

హైదరాబాద్, జనవరి 27 (నమస్తే తెలంగాణ): పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తున్నది. ఈ ఏడాది 5.07 లక్షల మంది పరీక్ష ఫీజు చెల్లించగా, 2,700 కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. నిరుటి కంటే ఈ ఏడాది 50 అదనపు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. నిరుటి కంటే ఈ ఏడాది 15 వేల మంది అదనంగా పరీక్షలు రాయబోతున్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో విద్యార్థుల సంఖ్యను కనిష్ఠంగా 120, గరిష్ఠంగా 280 మందికే పరిమితం చేయనున్నారు. అంతకు మించి విద్యార్థులు ఉంటే అదే కేంద్రంలో అదనపు వసతులు ఉంటే ఒకే పాఠశాలలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఒక పరీక్ష కేంద్రాన్ని 'ఏ' పరీక్ష కేంద్రంగా, మరో దానిని 'బీ' కేంద్రంగా వ్యవహరిస్తారు. ఒక్కో కేంద్రంలో ఇద్దరు పోలీసులను బందోబస్తు కోసం వినియోగించాలని, సమస్యాత్మక కేంద్రాల సంఖ్యను ఈసారి పెంచాలని అధికారులు భావిస్తున్నారు.

5 వరకు టెన్త్ పరీక్ష ఫీజు చెల్లింపునకు అవకాశం

పదో తరగతి పరీక్ష ఫీజును ఆలస్య రుసుముతో చెల్లించేందుకు ఎస్సెస్సీ బోర్డు అవకాశం కల్పించింది. రూ.1000 ఆలస్య రుసుంతో ఫిబ్రవరి 5లోగా రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించవచ్చని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఇంటర్ పరీక్ష ఫీజు గడువు పెంపు

హైదరాబాద్, జనవరి 27 (నమస్తే తెలంగాణ): వార్షిక పరీక్షల ఫీజు చెల్లింపు గడువును ఇంటర్మీడియట్ బోర్డు పొడగించింది. రూ.4 వేల ఆలస్య రుసుంతో ఈనెల 29 వరకు చెల్లించేందుకు అవకాశం కల్పించినట్టు ఎగ్జామినేషన్ కంట్రోలర్ తెలిపారు.

వీసీల నియామకాలకు నోటిఫికేషన్

- వచ్చేనెల 12 వరకు స్వీకరణకు అవకాశం

హైదరాబాద్, జనవరి 27 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో వీసీ (వైస్ చాన్సలర్ల)ల నియామకంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మేరకు దరఖాస్తులను ఆహ్వానిస్తూ ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్ర వెంకటేశం శనివారం నోటిఫికేషన్ జారీ చేశారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా, పొట్టి శ్రీరాములు (తెలుగు), డాక్టర్ బీఆర్ అంబేద్కర్ (దూర), జవహర్‌లాల్ నెహ్రూ (టెక్నాలజీ), వరంగల్ కాకతీయ, నల్లగొండ మహాత్మాగాంధీ, కరీంనగర్ శాతవాహన, నిజామాబాద్ తెలంగాణ, మహబూబ్‌నగర్ పాలమూరు, హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ (జేఎన్ఏఎఫ్ఏయూ) విశ్వవిద్యాలయాల వీసీల భర్తీ కోసం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. వివరాలకు www.tsche.ac.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని పేర్కొన్నది.

వచ్చే నెలలో కానిస్టేబుల్ ఫలితాలు!

- సుప్రీంకోర్టులో లిస్టు కాని టీఎస్ఎస్‌పీఆర్బీ అప్పీల్
- వేలాది మంది అభ్యర్థుల నిరీక్షణకు త్వరలోనే తెర

హైదరాబాద్, జనవరి 27 (నమస్తే తెలంగాణ): కానిస్టేబుల్ తుది ఫలితాల విడుదలపై త్వరలోనే క్లారిటీ రానున్నది. వచ్చేనెల మూడో వారంలోనే ఫలితాల విడుదల అంశం ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉన్నది. నిపుణుల కమిటీ వేయాలన్న రాష్ట్ర హైకోర్టు తీర్పుపై అసంతృప్తితో ఉన్న తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీఎస్ఎస్‌పీఆర్బీ) ఇప్పటికే సుప్రీంకోర్టులో ఫలితాల విడుదలపై అప్పీల్‌కు వెళ్లింది. జరిగిన తప్పొప్పులపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవరిస్తూ, నిపుణుల కమిటీ వేయాలన్న తీర్పును సైతం సవాల్ చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. టీఎస్ఎల్‌పీఆర్బీ వేసిన అప్పీల్ సుప్రీంకోర్టులో ఇంకా లిస్ట్ కాలేదని సమాచారం. కేసు హియరింగ్‌కు వస్తే.. ఫలితాల విడుదలపై ఒకట్రెండు వాయిదాల్లోనే క్లారిటీ వస్తుందని బోర్డు భావిస్తున్నది. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల నిపుణుల కమిటీ తుది నివేదికను సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు సమర్పించినట్టు సమాచారం. దీంతోపాటు సుప్రీంకోర్టు తుది తీర్పుపైనా ఉత్కంఠ నెలకొంది.

టీ హబ్‌లో నేడు ఫాష్‌టెక్ ఫ్యూజన్

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 27 (నమస్తే తెలంగాణ): ప్రపంచ తెలుగు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కౌన్సిల్ (డబ్ల్యూటీఐటీసీ) ఆధ్వర్యంలో ఆదివారం ఫాష్‌టెక్ ఫ్యూజన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కౌన్సిల్ అధ్యక్షుడు సందీప్‌కుమార్ మక్తాల తెలిపారు. ఫ్యాషన్, సాంకేతిక రంగాల కలయికతో టీహబ్ వేదికగా దీనిని నిర్వహిస్తున్నామని, వివరాలకు 9491975179, 7673995841 నంబర్లలో సంప్రదించవచ్చునని తెలిపారు.

టీఎస్ ఎప్‌సెట్ కన్వీనర్‌గా డీన్‌కుమార్

- ఐసెట్‌కు నర్సింహాచారి, ఎడ్‌సెట్‌కు మృణాళిని
- ఇతర సెట్స్‌కూ కన్వీనర్ల నియామకం
- ఉన్నతవిద్యామండలి చైర్మన్ లింబాద్రి
- ముగ్గురు మహిళలకు అవకాశం

ప్రొఫెసర్ డీన్‌కుమార్, అరుణకుమారి, నర్సింహాచారి, శ్రీరాం వెంకటేశ్, విజయలక్ష్మి

హైదరాబాద్,జనవరి27 (నమస్తే తెలంగాణ): ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ ఎప్‌సెట్ కన్వీనర్‌గా జేఎన్టీయూహెచ్ సివిల్ ఇంజినీరింగ్ విభాగం హెచ్‌వోడీ ప్రొఫెసర్ డీన్‌కుమార్ ఎంపిక య్యారు. ఎప్‌సెట్‌తోపాటు మరో 6 ప్రవేశ పరీక్షల సెట్స్ కన్వీనర్లను ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి శనివారం ప్రకటించారు. పీజీఈసెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ ఏ అరుణకుమారి (జేఎన్టీయూ), ఐసెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ నర్సింహాచారి (కేయూ), ఈసెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ (ఓయూ), లాసెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ బీ విజయలక్ష్మి (ఓయూ), ఎడ్‌సెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ మృణాళిని (ఎంజీయూ), పీఈసెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ రాజేశ్‌కుమార్ (శాతవాహన)ను కన్వీనర్లుగా నియమించారు. వీరిలో ముగ్గురు తప్ప మిగతావారంతా గతంలో బాధ్యతలు నిర్వహించిన వారే. ఏడు సెట్స్ కన్వీనర్లలో ముగ్గురు మహిళలే ఉండటం విశేషం. ప్రవేశ పరీక్షల షెడ్యూల్స్, వర్సిటీలు, కన్వీనర్లను ప్రకటించడంతో విద్యార్థులు సన్నద్ధతపై దృష్టి సారించనున్నారు. ఎప్‌సెట్ నోటిఫికేషన్ ఫిబ్రవరి రెండో వారంలో జారీ కానుండగా, ఇతర ప్రవేశ పరీక్షల నోటిఫికేషన్లనూ అదే నెలలో విడుదల చేస్తారు.

ప్రొఫెసర్ మృణాళిని, రాజేశ్‌కుమార్

ప్రవేశ పరీక్ష (కోర్సులు)	నిర్వహించే వర్సిటీ	సెట్ కన్వీనర్
ఎంసెట్ (బీఈ/బీటెక్, బీ పార్మసీ)	జేఎన్టీయూహెచ్	ప్రొఫెసర్ బీ డీన్ కుమార్
పీజీఈసెట్ (ఎంఈ/ ఎంటెక్, ఎం పార్మసీ)	జేఎన్టీయూహెచ్	ఏ అరుణకుమారి
ఐసెట్ (ఎంబీఏ, ఎంసీఏ)	కాకతీయ	ప్రొఫెసర్ ఎస్ నర్సింహాచారి
ఈసెట్ (బీఈ/ బీటెక్, బీ పార్మసీలో ల్యాటల్ ఎంట్రీ)	ఉస్మానియా	ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్
లాసెట్, పీజీలాసెట్ (ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం)	ఉస్మానియా	ప్రొఫెసర్ బీ విజయలక్ష్మి
ఎడ్‌సెట్ (బీఈడీ)	మహత్మాగాంధీ	ప్రొఫెసర్ మృణాళిని
పీఈసెట్ (బీపీఈడీ, యూజీడీపీఈడీ)	శాతవాహన	ప్రొఫెసర్ రాజేశ్‌కుమార్

టీఎస్‌పీఎస్సీలో ఆంధ్రా వ్యక్తి

- 321 మంది దరఖాస్తుదారుల్లో ఒక్కరూ తెలంగాణవారు లేరా?
- మెంబర్ రామ్మోహన్‌రావు నియామ కంపై సర్వత్రా విమర్శలు
- సోషల్‌మీడియా వేదికగా సీఎం రేవంత్‌పై మండిపాటు

హైదరాబాద్, జనవరి 27 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మెంబర్‌గా ఆంధ్రా వ్యక్తిని నియమించారు. దీనిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వ నిర్ణయంపై రాష్ట్రంలోని నిరుద్యోగ యువత సోషల్‌మీడియా వేదికగా నిప్పులు చెరుగుతున్నది. సభ్యులుగా నియమించేందుకు తెలంగాణకు చెందిన వారిలో అర్హులు ఎవరూ లేకుండా పోయారా? అని నిలదీస్తున్నది. నియామకంపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నది. టీఎస్‌పీఎస్సీలో ఖాళీగా ఉన్న మెంబర్ల పోస్టుల నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. అందుకోసం 321 మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో ప్రస్తుతం 5 మందిని ఎంపిక చేసి గవర్నర్‌కు ప్రతిపాదనలు పంపగా ఆమె ఆమోదించారు. అనితా రాజేంద్ర, అమీర్ ఉల్లా ఖాన్, నర్రి యాదయ్య, పాల్వాయి రజనికుమారి, యరబాది రామ్మోహన్‌రావును సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసింది. అయితే సభ్యుడిగా రామ్మోహన్‌రావును నియమించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆంధ్రాకు చెందిన వ్యక్తిని సభ్యుడిగా నియమించడంపై తెలంగాణ వాదులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

ఏపీ వ్యక్తిగానే గుర్తింపు

రామ్మోహన్‌రావుది కృష్ణా జిల్లా నందిగామ. ఆయన తండ్రి రాజరత్నం నీటిపారుదల శాఖలో డ్రైవర్‌గా శ్రీశైలం ప్రాజెక్టులో పనిచేశారు. తమ స్వస్థలం ఏపీలోని నంద్యాల జిల్లా సున్నిపెంటగా రామ్మోహన్‌రావు స్వయంగా చెప్పుకుంటారు. 1984లో ఆంధ్రా యూనివర్సిటీలో బీఈ సివిల్ ఇంజినీరింగ్ పూర్తిచేశారు. 1986లో విద్యుత్తు శాఖలో శ్రీశైలం కుడిగట్టు విద్యుత్తు కేంద్రంలో ఏఈగా చేశారు. రాష్ట్ర విభజన అనంతరం ఆయనను తెలంగాణ ప్రభుత్వం ఏపీకి చెందిన వ్యక్తిగా గుర్తించింది. ఉద్యోగుల విభజన సందర్భంగా తెలంగాణ ఆప్షన్ ఎంచుకున్న 214 మందిలో ఆయన కూడా ఒకరు. అయినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం తిరస్కరించి చాలా రోజులపాటు పోస్టింగ్ కూడా ఇవ్వలేదు. అయితే ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు పోస్టింగ్ ఇచ్చారు. ప్రస్తుతం టీఎస్‌జెన్‌కో ఈడీ (సివిల్, హైడల్)గా కొనసాగుతున్నారు. వచ్చే ఏప్రిల్‌లో పదవీ విరమణ పొందాల్సి ఉన్నది. పూర్తిగా ఆంధ్రాకు చెందిన వ్యక్తిని టీఎస్‌పీఎస్సీలో సభ్యుడిగా నియమించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కమిషన్ సభ్యులుగా నియమితులైన వారిలో చాలా మంది తమతమ రంగాల్లో ప్రత్యేక నిపుణులు. విశిష్ట ప్రతిభ చూపి అవార్డులను అందుకున్నవారు కూడా ఉన్నారు. అలాంటిదేమీ లేకపోయినా కేవలం ఉద్యోగిగా చేసిన సేవల ఆధారంగానే రామ్మోహన్‌రావును సభ్యుడిగా నియమించడం గమనార్హం. దీనిపై ఇటు తెలంగాణ వాదులు, అటూ నిరుద్యోగులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడుతున్నారు. 321 మంది దరఖాస్తు దారుల్లో తెలంగాణకు చెందిన అర్హులు ఒక్కరూ కనిపించలేదా? అని సోషల్‌మీడియా వేదికగా నిలదీస్తున్నారు. వెంటనే ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

జపాన్‌లో నర్సింగ్ ఉద్యోగాలకు రేపు పరీక్ష

హైదరాబాద్, జనవరి 27(నమస్తే తెలంగాణ): జపాన్ ప్రభుత్వ పథకం కింద పనిచేసేందుకు నర్సింగ్ సిబ్బందికి శిక్షణ, నియామకం కోసం సోమవారం హైదరాబాద్ విద్యానగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్కిల్ ట్రైనింగ్ (ఎన్ఎస్ఐటీ) సెంటర్‌లో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్(టామ్‌కామ్) ఆధ్వర్యంలో ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ పరీక్షను నిర్వహించనున్నారు. 22 నుంచి 30 ఏళ్ల వయసు గల తాజా నర్సింగ్ గ్రాడ్యుయేట్లు, జీఎన్ఎం డిప్లొమా ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. ముందస్తు పని అనుభవం అవసరం లేదు. వివరాలకు టామ్‌కామ్ వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చు.

కొత్త పన్ను పరిమితి 8 లక్షలు?

బేసిక్ లిమిట్ రూ.5 లక్షలకు చేరుతుందన్న అంచనాలు



న్యూఢిల్లీ, జనవరి 27: ఇది ఎన్నికల సంవత్సరమైనందున ఫిబ్రవరి 1న లోక్‌సభకు సమర్పించబోయే బడ్జెట్లో వేతన జీవులకు ఊరట కల్పించే చర్యలు ఉంటాయని పన్ను నిపుణులు అంచనా వేస్తున్నారు. వ్యక్తిగత ఆదాయపు పన్ను భారం తగ్గించే కొద్దిపాటి వరాల్ని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించవచ్చని అంటున్నారు. వాస్తవానికి ఇది మధ్యంతర బడ్జెట్ అయినప్పటికీ, ఏప్రిల్-మే నెలల్లో జరగనున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పూర్తిస్థాయి బడ్జెట్ తరహాలోనే ప్రతిపాదనలు ఉంటాయని అంచనా వేస్తున్నట్టు ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ట్యాక్స్ ప్రాక్టీషనర్స్ ప్రెసిడెంట్ నారాయణ్ జైన్ చెప్పారు. కొత్త పన్ను విధానంలోకి మారేందుకు ప్రోత్సాహకంగా వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు సెక్షన్ 87ఏ కింద మరికొంత రాయితీ ఇవ్వవచ్చని, ట్యాక్స్ రిబేట్లతో కలుపుకుని పన్ను మినహాయింపు పరిమితిని ప్రస్తుత రూ.7 లక్షల నుంచి రూ.8 లక్షలకు పెంచే చాన్స్ ఉందని జైన్ వివరించారు. కొత్త పన్ను పద్ధతిలో ప్రస్తుత బేసిక్ లిమిట్ రూ.3 లక్షలుకాగా, దానిని రూ.5 లక్షలకు పెంచే అవకాశం కూడా ఉన్నదని ట్యాక్స్ నిపుణులు అంటున్నారు.

80సీ, 80డీ పరిమితులు పెంచవచ్చు

ఎన్నికల సంవత్సరమైనందున సామాన్య వేతన జీవులకు బహుమతిగా పన్ను ఆదాయంపై ఇప్పుడు అమలవుతున్న దిగువస్థాయి శ్లాబ్ రేట్లను తగ్గించవచ్చని శార్దూల్ అమర్‌చంద్ మంగళదాస్ అండ్ కో సీనియర్ అడ్వయిజర్ సంజీవ్ మల్హోత్రా అభిప్రాయం వ్యక్తం చేశారు. కొత్త పన్ను విధానాన్నే పన్ను చెల్లింపుదారులు అనుసరించాలన్నది ప్రభుత్వ అభిమతం అయినప్పటికీ, పాత, కొత్త పద్ధతుల్లో ఒక దానిని ఎంచుకునే ఆప్షన్ కొనసాగిస్తుందని భావిస్తున్నట్టు మల్హోత్రా తెలిపారు. పాత పన్ను పద్ధతిలో పొదుపు పత్రాలు, బీమా ప్రీమియంలు, గృహ రుణాలపై వడ్డీ తదితరాలకు సెక్షన్లు 80సీ, 80డీల కింద ప్రస్తుతం ఉన్న పరిమితుల్ని పెంచే చాన్స్ ఉన్నదన్నారు. భారత్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ ఎన్‌జీ ఖైతాన్ తన అంచనాల్ని వెల్లడిస్తూ వేతన జీవుల పన్ను భారం తగ్గేరీతిలో మధ్యంతర బడ్జెట్ ప్రతిపాదనలు ఉంటాయన్నారు.

ఈవీలపై పన్నులు తగ్గించండి

వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టనున్న మధ్యంతర బడ్జెట్‌పై ఆటోమొబైల్ ఇండస్ట్రీ వర్గాలు గంపెడు ఆశపెట్టుకుంటున్నారు. ఈసారి బడ్జెట్‌లో హైబ్రిడ్ వాహనాలతోపాటు ఈవీ విడిభాగాలపై తక్కువ జీఎస్టీని విధించాలని ప్రభుత్వానికి ఇండస్ట్రీ వర్గాలు కోరుతున్నాయి. దేశవ్యాప్తంగా ఈవీలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఫేమ్3 స్కీంను ప్రవేశపెట్టాలని, లిథియం-అయాన్ బ్యాటరీలపై జీఎస్టీని తగ్గించాలని, ఎంట్రీలెవల్ ద్విచక్ర వాహనాలపై జీఎస్టీని తగ్గించాలని కోరుతున్నారు. ప్రస్తుతం వీటిపై 18 శాతం పన్నును వసూలు చేస్తున్నారు.

సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డీ శ్రీధర్‌బాబును కలిసిన కెనడాకు చెందిన స్మైల్ డిజిటల్ హెల్త్ కంపెనీ సీఈవో డంకన్ వెదర్‌స్టన్ తదితరులు

ఎంఎస్ఎంఈలకు త్వరలో కొత్త పాలసీ

బాల వికాస ఈవెంట్‌లో మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి

హైదరాబాద్, జనవరి 27 (నమస్తే తెలంగాణ): సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ)ల కోసం త్వరలో నూతన విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్టు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. ముఖ్యంగా సోషల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు తోడ్పాటు నందించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కీసరలోని బాల వికాస క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన బాల వికాస సెంటర్ ఫర్ సోషల్ అండ్ రెస్పాన్సిబుల్ బిజినెస్ (సీఎస్ఆర్‌బీ) వార్షిక ఈవెంట్‌ను, సోషల్ స్టార్టప్ ఎక్స్‌పోను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని చెప్పారు. అట్టడుగు స్థాయిలో సామాజిక మార్పును తీసుకొచ్చేందుకు బాల వికాస లాంటి సంస్థల సహకారం ఎంతో అవసరమని తెలిపారు.

రాష్ట్రంలో స్మైల్ డిజిటల్ పెట్టుబడులు

కెనడాకు చెందిన స్మైల్ డిజిటల్ హెల్త్ కంపెనీ సీఈవో డంకన్ వెదర్‌స్టన్.. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డీ శ్రీధర్‌బాబును శనివారం సచివాలయంలో కలిశారు. అదేవిధంగా ఎస్ఆర్ఏ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కంపెనీ ప్రతినిధి రాయ్ హుస్సేన్ మంత్రిని కలిశారు. హెల్త్‌కేర్ రంగంలో డాటాకు సంబంధించిన కార్యకలాపాలు నిర్వహించేందుకుగాను రాష్ట్రంలో కంపెనీని ఏర్పాటు చేస్తామని, తద్వారా 500 నుంచి 1,000 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయని మంత్రికి వివరించారు.

వాణిజ్య

టూ-ఇన్-వన్ ఎలక్ట్రిక్ వాహనం

- ఆవిష్కరించిన హీరో

న్యూఢిల్లీ, జనవరి 27: వినూత్న వాహనాలను ప్రవేశపెట్టడంలో ఎప్పుడూ ముందుండే ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ హీరో..టూ-ఇన్=వన్ ఎలక్ట్రిక్ వాహనాన్ని ఆవిష్కరించింది. అవసరాలకు అనుగుణంగా ద్విచక్ర వాహనం, త్రీ వీలర్ విద్యుత్ వాహనాన్ని మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకొచ్చింది హీరోకు చెందిన సర్జ్ స్టార్టప్. ఇటీవల జరిగిన హీరో వరల్డ్ కార్యాక్రమంలో ఈ వాహనాన్ని ప్రదర్శించింది కూడా. సర్జ్ ఎస్32 పేరుతో పిలువబడే ఈ వాహనం అవసరాలకు తగ్గట్టుగా కావాల్సిన విధంగా కేవలం మూడు నిమిషాల్లోనే మార్చుకోవచ్చునని తెలిపింది. వ్యాపార అవసరాలకోసం మూడు చక్రాలుగాను, వ్యక్తిగత అవసరాలకోసం ద్వి చక్ర వాహనంగా మార్చుకునే వీలుంటుంది. ఈ వాహనం రెండు వేరువేరు సామర్థ్యాలతో రూపొందించింది. 11 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన మూడు చక్రాల వాహనం టాప్ స్పీడ్ 50 కిలోమీటర్లు కాగా 500 కిలోల సరుకు బరువును మోసుకెళ్లగలదు. 3 కిలోవాట్ల బ్యాటరీతో తయారు చేసిన ద్విచక్ర వాహనం గరిష్ఠంగా 60 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించనున్నది.

ఫ్లిప్‌కార్ట్‌కు బిన్నీ బన్సల్ గుడ్‌బై

న్యూఢిల్లీ, జనవరి 27: ఫ్లిప్‌కార్ట్ బోర్డు నుంచి వైదొలిగారు బిన్నీ బన్సల్. ఈ నెల మొదట్లో ఈ-కామర్స్ స్టార్టప్ ఓప్‌డోర్‌ను ప్రారంభించిన నేపథ్యంలో ఇతర సంస్థల్లో బోర్డులకు రాజీనామా చేస్తున్నారు. సచిన్ బన్సల్‌తో కలిసి బిన్నీ బన్సల్ 2007లో బెంగళూరు కేంద్రంగా ఫ్లిప్‌కార్ట్‌ను ప్రారంభించారు. ఫ్లిప్‌కార్ట్‌ను వాల్‌మార్ట్ హస్తగతం చేసుకున్ననాటి నుంచి ఒక్కొక్కరు సంస్థను వీడుతున్నారు. ఇప్పటికే సచిన్ బన్సల్ తన పదవి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే.

SUPER HIT... నేడే చూడండి

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.002.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

రాజధాని 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ఏఎంబి - గచ్చిబౌలి 10.15 1.05,7.35,10.30, తమిళ్: 4.25PM
ఏఏఏ ఎ/సి - అమీర్‌పేట్ 10.30,1.30,4.35,7.30,10.25
ప్రసాద్ -ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 1.55,10.50, తమిళ్: 11.00,7.50PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 2.00,11.00PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.10,1.00,8.00,10.40
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,1.40,7.10,10.20
PVR నెక్సస్ - కూకట్‌పల్లి 10.00 1.00,7.30,10.40 తమిళ్: 4.20PM
PVR గలేరియా - పంజాగుట్ట 10.50,1.05,7.50,11.00
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.10,1.10,4.15,10.50
PVR పీవిఆర్ - మూసారంబాగ్ 10.05,1.15,7.40,10.50
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.20,4.10,10.40PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.30,1.40,8.00,11.10
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 10.10,12.40,7.50,11.00
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 10.20,4.10,10.40PM
లులు మాల్ - కూకట్‌పల్లి 1.10,11.05 తమిళ్: 7.45PM
CCPL - మల్కాజ్‌గిరి 1.10,4.00,11.00 తమిళ్: 10.05PM
డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 10.00,1.10,4.25,7.40 తమిళ్: 10.55PM
మంత్రామాల్ - అత్తాపూర్ 1.10,4.10,10.55 తమిళ్: 10.30PM
సుధ - శాలిబండ 1.40,8.10 తమిళ్: 11.15PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.50,1.50,7.30,10.40
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 11.45,7.20,10.30PM
ఎం.పి.మాల్ - కాచిగూడ 12.30,7.20PM
సత్యనెక్లెస్ మాల్స్ - కూకట్‌పల్లి 10.15,1.45,7.20,10.30
అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.30,1.40,7.30,10.40
మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.00,3.50,10.30PM
మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 10.00,3.50,10.30PM
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.00,3.50,10.30PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00,10.50PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.50,11.00PM
ఏఎంఆర్ - మౌలాలి 2.00,8.30 తమిళ్: 12.45PM
ప్లాటినమ్ - అమీర్‌పేట్ 10.30,4.30,10.45PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.20,7.15,10.25PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.25,1.30,4.35,7.35,10.20
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.30,1.35,7.30,10.30
జీపిఆర్ - కూకట్‌పల్లి 10.30,1.00,7.30,10.35
ఏషియన్‌రాధిక - కాప్రా 10.30,1.35,7.15PM
సినీప్లానెట్ - కొంపల్లి 10.25,1.30,7.20,10.35
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 11.00,4.50,7.50PM
టివోలి - సికింద్రాబాద్ 10.45,4.40,10.40PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.15PM
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.20,1.20,4.25,7.25,10.30
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,6.30PM
ప్లాటినమ్ - గచ్చిబౌలి 9.00,5.00,8.00,10.55
జెపి - చందానగర్ 10.25 1.30,4.35,7.35,10.20
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 2.45PM
SVC లక్ష్మీ - కర్మన్‌ఘాట్ 2.30PM
SVC సంగీత - ఆర్.సి.పురం 6.30,9.30PM
మహాలక్ష్మీ ఎ/సి - కొత్తపేట్ 11.15,2.30,9.45PM
ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.15,6.15PM
తాళ్ళూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.152.15,6.15,9.15
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.00,6.15PM
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 2.00,9.00PM
సాయిపూజ 70 ఎ/సి - సూరారం 2.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,6.00PM
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం 2.15,9.15PM
ఏషియన్ జ్యోతి - ఆర్.సి.పురం 11.00,2.00PM
అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్ 11.00,6.00PM
రామకృష్ణ 70 - అబిడ్స్ 11.30,2.30
ఏషియన్ స్వప్న - కాటేదాన్ 11.00,6.15PM
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,6.00PM
BR హైటెక్ 70 ఎ/సి - మాదాపూర్ 11.00,6.00
VLS శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.30,6.00PM
శివరంజని ఎ/సి - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00PM
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15PM
యాకుత్‌మహల్ - యాకుత్‌పుర 12.15,3.15,6.30,9.45
వెంకటేశ్వర ఎ/సి - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మీకళామందిర్ - అల్వాల్ 6.30,9.30PM
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 2.00,9.00PM
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,6.00PM

వరంగల్ జిల్లా
జెమిని ఎ/సి - వరంగల్
పివిఆర్ యస్2 - వరంగల్
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
ఏషియన్ అశోక - హన్మకొండ
అమృత ఎ/సి - హన్మకొండ
శాంభవి ఎ/సి - కాజీపేట్
స్వర్ణకళామందిర్ - జనగాం
ఏషియన్ ముకుంద - మహబూబాబాద్
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్
ఆనంద్ ఎ/సి - భూపాలపల్లి
ఖమ్మం జిల్లా
శ్రీనివాస ఎ/సి - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
శ్రీనివాస ఎ/సి - సత్తుపల్లి
సీతారామ ఎ/సి - ఇల్లందు
సత్యభాస్కర్ - మణుగూర్
కరీంనగర్ జిల్లా
శివ 70 ఎ/సి - కరీంనగర్
ముక్త ఎ2 శ్రీనివాస - కరీంనగర్
ప్రతిమా - కరీంనగర్
ఊర్వశి ఎ/సి - గోదావరిఖని
అన్నపూర్ణ ఎ/సి - జమ్మికుంట
బాలాజీ ఎ/సి - జగిత్యాల
శ్రీరామ ఎ/సి - సుల్తానాబాద్
యస్.ఆర్ సినిమాస్ - మంథాని
శ్రీనివాస 70 ఎ/సి - పెద్దపల్లి
వెంకటేశ్వర - హుస్నాబాద్
లక్ష్మీ 70 ఎ/సి - మెట్‌పల్లి
నటరాజ్ - హుజూరాబాద్
నిజామాబాద్ జిల్లా
ఉషాప్రసాద్ - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా 70 ఎ/సి - కామారెడ్డి
పివిఆర్ 70 ఎ/సి - ఆర్మూర్
బృందావన్ ఎ/సి - ఆర్మూర్
మహబూబ్‌నగర్ జిల్లా
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిబాబా - షాద్‌నగర్
మల్టీప్లెక్స్ - గద్వాల్
సత్యలక్ష్మీ ఎ/సి - అచ్చంపేట్
భవాని 70 ఎ/సి - కొత్తకోట
వెంకటరమణ ఎ/సి - జడ్చర్ల
శ్రీరామ ఎ/సి - వనపర్తి
అశోక ఎ/సి - కల్వకుర్తి
వెంకటేశ్వర కాంప్లెక్స్ - ఆమనగల్
భువనేశ్వరి ఎ/సి - ఐజ
నల్గొండ జిల్లా
తిరుమల ఎ/సి - నల్గొండ
శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ
విట్రోస్ ఎ/సి - కోదాడ
జిహెచ్‌ఆర్ ఎ/సి - కోదాడ
రంగ 70 ఎ/సి - కోదాడ
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
అలంకార్ ఎ/సి - సూర్యాపేట్
రామకృష్ణ ఎ/సి - నకిరేకల్
మల్లేశ్వరి ఎ/సి - తిరుమలగిరి
శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్
ఆదిలాబాద్ జిల్లా
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
జెమిని - మంచిర్యాల
శ్రీనివాస ఎ/సి - మంచిర్యాల
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి శ్రీరాంపూర్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
మెదక్ జిల్లా
సాయిదత్తా ఎ/సి - మెదక్
ఎన్.సినిమాస్ - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
ఏషియన్ శ్రీనివాస్ - సిద్దిపేట్
యాదగిరి ఎ/సి - గజ్వేల్
సాయిడీలక్స్ - నర్సాపూర్
రంగారెడ్డి జిల్లా
శాంతమహల్ - తాండూర్
శైలజా ఎ/సి - వికారాబాద్
రాయచూర్
ఏషియన్ పద్మనాభ - రాయచూర్
స్మార్ట్ సినిమాస్ - సిందనూర్
GLOBAL CINEMAS LLP

విజయవంతమైన 3వ వారం

సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.002.30,6.00,9.20
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 2.00,9.15
సినీటౌన్ ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 2.30PM
తాళ్ళూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 2.00,9.00PM
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,6.00PM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 1.00,7.00,10.00PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.00,7.40PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.15,7.30,10.50PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.00,1.00,7.20,10.40
PVR గలేరియా - పంజాగుట్ట 10.10,7.30,10.50PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.00,7.30,10.50PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.00,7.30,10.50PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 7.30,10.50PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 4.45,11.00PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.20,11.00PM
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 7.30,10.50PM
లులు మాల్ - కూకట్‌పల్లి 10.00,10.45PM
CCPL - మల్కాజ్‌గిరి 10.45,4.35PM
డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 10.10,4.35,11.00PM
మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,4.05,10.30PM
సుధ - శాలిబండ 10.40,4.50PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.20,7.20,10.40PM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 12.55,7.50,10.50PM
ఎం.పి.మాల్ - కాచిగూడ 12.55,10.30PM
సత్యనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ 10.15,7.30,10.50PM
అశోక ఎ/సి - వై.జంక్షన్ 11.45,6.40,10.00PM
మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 7.30,10.40PM
మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 1.10,7.30PM
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 7.30,10.30PM
- మౌలాలి 2.00PM
ప్లాటినమ్ - అమీర్‌పేట్ 1.30,7.30PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.20,10.20PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.40,10.30PM
లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,2.40,9.30PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 1.20,4.25,7.30PM
జిపిఆర్ - కూకట్‌పల్లి 1.15,4.20PM
ఏషియన్‌రాధిక - కాప్రా 1.15,7.30PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 1.30,4.15,7.35PM
ఏఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.00,1.15,7.30,10.40
ఏఏఏ ఎ/సి - అమీర్‌పేట్ 1.05,4.15,7.20PM
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 4.35
టివోలి - సికింద్రాబాద్ 1.00,7.20PM
సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.25,7.35,10.40PM
దిల్‌సుఖ్‌నగర్ 9.15PM
షా - చింతల్ 2.45PM
ప్లాటినమ్ - గచ్చిబౌలి 11.30,2.15,11.15PM
జెపి ఎ/సి - చందానగర్ 4.307.35,10.40PM